# ఆశాలత



పి. రాజగోపాల నాయుడు

“ఏమండీ, బ్రహ్మయ్యగారూ! మా అమ్మాయి కెవ్వరైనా ఒక సంబంధం చూసి పెట్టరూ?” అడిగాడు వసంతరాయులు.

“ఏం కావాలి సంబంధానికి? గొప్పవాళ్ళా? నాకు నెల జీతం వస్తుంటే అంత పెద్ద కట్నాలు పోయాలి.”

“మేమే. కాని, అంత డబ్బు ఎక్కడ తేగలం? ఏదో రూపురేఖలు, చదువు సాము ఉంటే చాలు. అమ్మాయిని ఇచ్చేస్తాము.”

“ఇక కావలసిన దేమున్నది? ఆస్తి ఒకటే గదా?”

“అది ఉండినా లేకపోయినా ఫరవా లేదు.”

బ్రహ్మయ్య నవ్వాడు.

“ఏమి నవ్వుతున్నారు?” ప్రశ్నించాడు వసంతరాయులు.

“ఆస్తి ఉందని లేకపోనీ, రూపం ఎలా ఉండినా చాలు. ఏక్కైనా రూపాయులకు దిగు వెవ్వరూ అందరు గదా?”

బ్రహ్మయ్య అన్నాడు:

“అందరూ అలాగే ఉంటారా? మనకు హెచ్చైన వారు కూడా ఉంటారు.”

“మన మనుకోవలసిందే గాని —”

ఇంతలో గుళ్ళంబండి వచ్చి ఆగింది. ఆశాలత బండి దిగి, “రేపు ఉదయాన్నే రావాలి” అని బండి వాడికి చెప్పి లోపలికి వచ్చింది. వచ్చినావిడ వెంటనే గదిలోకి వెళ్ళిపోయింది.

వెడుతున్న ఆ యువతిని బ్రహ్మయ్య చూచాడు. ఆమె తటిల్లత లాగా మెరిసి మాయమైన ట్లనిపించింది. ఆమె ఎంతో అందంగా ఉంది. కాని...

“ఆమెకు చిన్నతనంలోనే పోలియో వచ్చింది. అప్పు డది పోలియో అని మాకు తెలియదు. అందువల్ల ఆమె కాళ్ళు—” వసంతరాయులు గొంతులో గద్గదిక తోచింది.

“అలాగా?” అన్నాడు బ్రహ్మయ్య.

“దానికి తోడు ఆమె తల్లి కూడా ఆమె చిన్నతనంలోనే పోయింది.” అతని కళ్ళలో నీళ్ళు తిరిగినవి.

“నేను కూడా విన్నాను. చాలా కష్టాలు పడ్డట్లున్నది మీరు” అన్నాడు బ్రహ్మయ్య.

“శత్రువుకు కూడా ఆ కష్టాలు రాగూడదు. ఏదో విధంగా ఇంతవరకు గడిపి గట్టెక్కాను. ఇప్పు డీమెకు వివాహమయిపోతే మరలా నాకు ఒక సమస్య గూడా ఉండదు. మీరు ఎన్నో చోట్ల తిరుగుతుంటారు. ఈ విషయాన్ని మాత్రం మరవకండి.”

“తప్పనిసరిగా ప్రయత్నిస్తాను. కాని, దేవుని దయ ఉండాలి గదా!”

“అవునవును. ఆతని దయ లేకుండా ఏదీ కాదు” అన్నాడు వసంతరాయులు.

సెలవు తీసుకుని వెళ్ళాడు బ్రహ్మయ్య.

కుమార్తె పెద్దదయిపోతున్నది. ఇక ఎమ్. ఏ. కూడా ఒక సంవత్సరంలో పూర్తవుతుంది. మరలా ఏమి చేయాలో వసంతరాయులకు తోచలేదు. అందువల్లనే తన ఇంటికి వచ్చిన వారికి, తనకు కనబడిన వారికి— ఒకరి కేమిటి, అందరికీ— ఆమె పెళ్ళి విషయాన్ని గూర్చి చెబుతుంటారు వసంతరాయులు. అలా చెప్పిన వారిలో బ్రహ్మయ్య కూడా ఒకడు.

వసంతరాయులు చెప్పడం వరకే గాని ఎవ్వరూ ఆ విషయమై అంతగా పట్టించుకోలేదు. పట్టించుకున్నా మంచి సంబంధాలను తీసుకుని రాలేదు. చదువుంటే రూపం లేదు. రూపముంటే చదువు లేదు. తనకే నచ్చలేదు. ఇక అమ్మాయి కెలా నచ్చుతుంది?

కుమార్తె విషయం ఒక పెద్ద సమస్యలాయి కూర్చున్నది వసంతరాయులకు. ఆమె కాళ్ళు సరిగా ఉన్నా బాగుండేది.

తన తండ్రి తన్ను గూర్చి చాలా బాధ పడుతున్నాడన్న విషయం ఆశాలతకు తెలుసు. కాని, ఆమె మాత్రం ఏమి చేస్తుంది? తనకు నచ్చిన సంబంధం ఒకటైనా వస్తే కదా?

రామారావు చక్కగా ఎత్తుగా ఉంటాడు. పొడుగాటి వేళ్ళు కలిగి ఉంటాడు. మాటలాడితే ఎంతో అందంగా ఉంటాడు. చాలా సరదాగా ఉంటాడు. అతడు కూడా ఆశాలత తరగతిలోనే ఉన్నాడు. అతడు కళాశాల విద్యార్థి సంఘానికి అధ్యక్షుడు. ఎప్పుడూ చాలా చురుగ్గా కనబడతాడు. ఏదో ఒక పనిలో నిమగ్నమై ఉంటాడు.

ఒక నాడు రామారావు వస్తున్నాడు. ఆశాలత ఎదురుపడింది. అకస్మాత్తుగా ఇద్దరి కళ్ళూ కలుసుకున్నవి. వెంటనే వాలిపోయినవి. అతడు ఆశాలతను దాటుకొని వెళ్ళాడు. ఆమె తిరిగి చూసింది. అతడు కూడా తిరిగి చూశాడు. మరలా ఇద్దరి కళ్ళూ కలిసి

విడిపోయినవి. ఆమె మనస్సొక విధంగా అయిపోయింది.

ఆ నాటి నుండి ఆమెకు రామారావు మీద మనస్సు లగ్నమయింది. రామారావుకు కూడా ఆమె మీద మనస్సు నాటినట్లుంది. అందుకనే గావాలి అతడు అప్పుడప్పుడూ పని కట్టుకుని ఆమె వైపు వెడుతుంటాడు. ఒక విధంగా ఆమె వైపు చూస్తుంటాడు. ఆ చూపుల్ని ఆమె భరించలేక పోతున్నది.

ఒకనా డామె బండినెక్కి వెళ్లబోతున్నది.

"ఏమండీ!" వెనక పిలుపు.

ఆమె వెనుదిరిగి చూసింది.

చిరునవ్వుతో రామారావు. ఆమె గుండె వేగంగా కొట్టుకున్నది.

"పేనా మరిచి వచ్చారు." చేయి చాచి పేనా నిచ్చాడు.

"థాంక్సు!" ఆమె దానిని తీసుకొన్నది.

అప్పు డతణ్ణి చూడబోయి, చూడలేక పోయింది. కాని, అతడు తిరిగి వెడుతున్నప్పుడు అలాగే చూస్తూ వెళ్లింది. అతని రూపు రేఖలు ఆమె హృదయంలో హత్తుకొన్నవి.

● ● ●

ఆ దినం ఆదివారం. వసంతరాయలు భగవద్గీత చదువుతున్నాడు.

"నాస్తి బుద్ధి రయుక్తస్య
నచా యుక్తస్య భావనా
నచా భావయతః శాన్తి
రశాంతస్య కుతః సుఖం."

'నిజమే! శాంతి లేని వానికి సుఖమెలా ఉంటుంది?' అనుకొన్నాడు వసంతరాయలు.

శాంతి ఎలా వస్తుంది?

ఎప్పుడూ కళకళలాడుతూ ఉండిన కుమార్తె ఇప్పుడు ఏదో బాధతో కుమిలిపోతున్నట్లున్నది. ఆమెకు తన మనస్సు తెలిసింది గావాలి. అందువల్ల ఆమె బాధపడుతున్నట్లుంది.


తల్లిలేని బిడ్డ. తా నెంత చూచినా ఆ కొరత ఉండనే ఉంటుంది. తనలాగే ఆమె కూడా దురదృష్టవంతురాలు. లేకుంటే ఆమె తల్లి మరణించి ఉండేది కాదు.

అమ్మాయి పెరిగి పెద్దదవుతున్నది. ఇప్పటికి ఇరవై ఒక్క సంవత్సరాలు. ఇంతవరకు సంబంధమే కుదరలేదు. ఇంటి దగ్గర ఖాళీగా ఉంచడ మెలాగని అతడు కుమార్తెను చదివిస్తున్నాడు. లేకుంటే ఎప్పుడో పెళ్లిచేసి ఉండవలసింది.

తా నిప్పుడు పేదవాడు. ఏమి చేయగలడు? ఒకప్పుడు తాను కూడా గొప్పగా సంపాదించినవాడే. ఆ సంపదనంతా భార్య పోయినతరవాత పూర్తిగాపోయింది. ఆమెతోటి ఆ మహాలక్ష్మి కూడా పోయింది. దక్కినదంతా కుమార్తె ఒక్కతే. ఆమె కూడా లేకుంటే తన జీవితమే అంధకారమయి ఉండేది.

తన మనస్సు కలతచెందినప్పుడు నవ్వు లొలుకుతున్న తన కుమార్తె కనబడితే, ఆ కలత అంతా మటుమాయమైపోయేది. కాని, ఇప్పు డా నవ్వులు కూడా కనబడడంలేదు. ఎందువల్లనో, ఆమె మనస్సులో ఉన్న బాధేమిటో అర్థం కావడం లేదు.

అతనికి అడగాలని ఉంది. కాని, అడగలేకపోతున్నాడు. బహుశా పరీక్షలు దగ్గరపడుతున్నందువల్ల ఆ ఒత్తిడితో అలా ఉందేమో?



ఫోటో — టి. జగన్నాథరావు (ముషీరాబాద్ నగర్)

ఎప్పుడూ ఏదో ఆలోచిస్తున్నట్లుంటుంది. పరధ్యానంగా ఉన్నట్లుంటుంది. అతని కేమీ అర్థం కాలేదు.

* * *

ఆశాలత కనబడకపోతే రామారావు కెలా ఉండేదో, రామారావు కనబడకపోతే ఆశాలతకు కూడా అలా ఉండేది. వీలున్నప్పు డెల్లా అతనివైపు చూస్తుండేది. అతని చూపులు తన చూపులతో కలిసినప్పుడు అదోలాగా అవుతుండేది. వారి చూపుల కలయిక తృప్తి నివ్వడానికి మారు మనస్సును మరికొంత కలత పెడుతుండేది. వారిని మరింత దగ్గరకు చేరుస్తుండేది.

ఆశాలత గుజ్జుబండిలో వచ్చి దిగేది. అప్పుడు రామారావు ఏదో పని మీద అప్పటికి వచ్చినట్లు వచ్చి ఉండేవాడు. ఆమె బండిలోనుండి దిగుతూంటే చూచి ఆనందించే వాడు. ఆమెకు కూడా అతడు ఉంటే ఎంతో బాగుండు ననుకునేది. ఆమె కూడా అతణ్ణి చూసి కళ్లు దించుకొనేది. కాని, వెంటనే అతణ్ణి చూడడానికి ప్రయత్నించేది. ఒకసారి వారి చూపులు కలుసుకొనేవి. మరొకసారి తప్పిపోయేవి. అప్పు డొకరి నొకరు ప్రత్యక్షంగా చూడగలిగే వారు. ఎంత చూచినా వారి మనస్సు తనివి నొందేది కాదు.

ఈలాగా చాలా దినాలు వారి మనస్సులు మూగగా బాధపడినవి. వారి కళ్లు మాట్లాడుకొన్నవి గాని, వారు మాట్లాడలేకపోయారు. మాట్లాడడానికి అదును కూడా లభించలేదు.

ఆశాలత మనస్సు రామారావు మీద గాఢంగా లగ్నమయింది. కాని, అందువల్ల లాభమేమున్నది?

అతడెవరో? తనెవరో?

ఆమె మనస్సు చివుక్కు మన్నది. ఆమె దిగులు పడిపోయింది. అతడు లేకుండా తాను బ్రతకగలదా? ఆమెకు సందేహం వేసింది.

కాని, తను కుంటిది. ఉన్నతడు పరిణయమాడుతాడా?

ఆమె నిట్టూర్చింది.

* *

ఒకనాడు బ్రహ్మయ్య వసంతరాయలు ఇంటికి వచ్చాడు. వసంతరాయలు లేచి అతణ్ణి తీసుకొని వచ్చి కూర్చోబెట్టాడు.

క్షేమసమాచారా లయిన తరవాత—

"ఏమండీ! నేను చెప్పిన విషయం?" అని ప్రశ్నించాడు వసంతరాయలు.

"ఎంతో ప్రయత్నించానండీ. సాధ్యం కాలేదు. కట్నం లేకపోయినా ఫరవాలేదు గాని, అమ్మాయి కుంటి అని ఉన్నదని ఏవో ప్రశ్నలు వేస్తూ పోతున్నారు."

"నిజమే మరి." నిట్టూర్చాడు వసంతరాయలు.

"కష్టమైనా [illegible] ఉంటే [illegible]"

[illegible] మాట్లాడలేదు.

● ● ●

"ఆశా!" ఎవరో పిలిచినట్లుంటే ఆశాలత వెనుదిరిగి చూసింది.

ఎదుట రామారావు.

వారి కళ్లు కలిసి విడిపోయినవి.

వారి హృదయాలలో విద్యుత్తు ప్రవహించింది.

"మీతో మాట్లాడడానికి వచ్చాను" అన్నాడు రామారావు.

ఆ నాడు ఆశాలత కొంత ముందుగానే కళాశాలకు వచ్చింది. క్లాసు టెస్టుకు చదువుకోవాలని అలా వచ్చింది. గర్ల్స్ రూమ్‌లో కూర్చుని చదవ నారంభించింది. అంతలోనే వినబడింది రామారావు పిలుపు.

అతడు తనతో మాట్లాడుతున్నాడు. ఏమవాలో ఆమెకు తోచలేదు.

"మీరు ఏమీ అనుకోకుంటే ఒక విషయం అడుగుదా మనుకొన్నాను."

ఆమె కేమి చెప్పాలో పాలుపోలేదు.

"ఏమంటారు?"

ఆమె అతనివైపు ప్రశ్నార్థకంగా చూసింది.

"మీరేమీ అనుకోరుగదా?" మరలా ప్రశ్నించాడు రామారావు.

అనుకోనన్నట్లు తల ఊపింది ఆశాలత.

"నిన్ను చూడకుండా ఉండలేక పోతున్నాను" అన్నా డతడు.

ఆ మాట అత డంటాడని ఆమె అనుకోలేదు. ఆమెకు స్వర్గాని కెగిసి కూర్చున్న ట్లనిపించింది.

"నాకు కూడా అలాగే ఉంది" అన్న దామె అనుకోకుండానే. అన్న తరవాత సిగ్గుపడింది.

అంతలోనే బయట అడుగుల చప్పుడయింది. రామారావు తటాలున వెళ్లిపోయాడు. ఆమె అప్పట అలాగే కూర్చుండిపోయింది.

● ● ●

ఉన్నట్లుండి వసంతరాయలకు గుండె ఆగిపోయింది. అతడు కూర్చున్న వాడు కూర్చున్నట్లే ఉన్నాడు.

ఆశాలత కళాశాల నుండి రాగానే లోనికి వచ్చింది.

వస్తూనే పలకరించే నాన్న గారు

పెదవి విప్పలేదు. ఆమె కది కొత్త అనిపించింది.

"నాన్నగారూ?" పలకరించింది.

వసంతరాయులు పలకలేదు.

దగ్గరకు వచ్చి చూసింది. నిశ్చే ష్టుడుగా ఉన్నాడు. కదిలించి చూసింది. కదలలేదు. చేతులు పట్టి చూసింది. తల పట్టి చూసింది. అన్నీ చల్లగా ఉన్నాయి. అతడు కర్రలాగా బిగుసుకు పోయి ఉన్నాడు.

ఆమె కున్న ఒకే ఒక ఆనిక కూడా పోయింది.

ఆమె భోరుమన్నది.

* * *

సుమారు పక్షం దినాలు కళాశాలలో కనబడలేదు ఆశాలత. ఆ రోజుల్లో రామారావు కేమీ తోచలేదు.

తండ్రి మరణించినందువల్ల ఆమె రాలేదని కర్ణాకర్ణిగా తెలిసింది రామా రావుకు. ఆ పక్షం రోజులూ ఏదో పోగొట్టుకున్నట్లుగా ఉన్నాడు రామా రావు. అతనిలో వచ్చిన ఆ మార్పుకి అతణ్ణి తెలిసిన వా రందరూ విస్తు పోయారు.

* * *

ఆశాలత ఒంటరిగా కూర్చుని కళ్లలో నీళ్లు పెట్టుకొంటున్నది.

వెలుపల ఏదో బండి వచ్చి ఆగినట్లు, అందులోనుండి ఎవ్వరో దిగినట్లు సవ్వడి.

ఆమె కళ్ల నీళ్లు తుడుచుకొని అటు చూసింది. రామారావు.

ఆమె మనస్సు ఉద్వేగంతో ఊగి పోయింది. తనకు తెలియకనే తాను లేచి నిలుచున్నది.

రామారావు లోనికి వచ్చాడు.

"కూర్చోండి. కూర్చోండి. ఎందుకు లేస్తారు?" అంటూ లోనికి వచ్చాడు రామారావు.

"తమరు కూర్చోండి." లేని నవ్వు తెచ్చిపెట్టుకుంటూ అన్నది ఆశాలత.

"ఏమీ దిగులు పెట్టుకోకండి." కూర్చుంటూ అన్నాడు రామారావు.

ఆమె కూడా కూర్చున్నది. ఆమె దుఃఖం గట్లు తెంచుకున్నది. పరామ ర్శించే వారు వచ్చినప్పుడు ఇక దుఃఖ మాగదు.

"నేను వచ్చి అడిగి ఉన్న మీ దుఃఖాన్ని పెరేపాను. మన్నించండి" అన్నాడు రామారావు.

ఆమె ఎంతో కష్టంతో దుఃఖాన్ని దిగమింగుకొన్నది.

"మీరు చాలా దినాలుగా రాకపోయే సరికి నాకు భయం వేసింది. తీరా తెలిసే



బాల గోపాలుడు    ఫోటో — ఇ. వి. ఆర్. వి. సుబ్బారావు

సరికి నా కెంతో బాధ వేసింది" అన్నాడు రామారావు.

ఆమె ఏమీ మాట్లాడలేదు.

"ఎప్పుడేమి జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. ఏమి జరిగినా ధైర్యంతో ముందుకు వెళ్లాలి. తప్పదు" అన్నాడు రామారావు.

ఆమె మాట్లాడలేదు.

"వస్తాను. కళాశాలకు వస్తుండండి. దిగులు తగ్గుతుంది" అంటూ లేవ బోయాడు.

"కూర్చోండి" అన్నది ఆశాలత.

అతడు కూర్చున్నాడు.

ఆమె ఏదో మాట్లాడా లనుకొన్నది. మాట్లాడలేకపోయింది.

* * *

ఆ నాటి నుండి రామారావు ఆశా లతతో చనువుగా మాట్లాడసాగాడు. చాలా దగ్గర కాచొచ్చాడు.

ఆశాలత కళాశాలలో రామారావును చూచి, అతడు తనతో చనువుగా ఉండడం చూచి కొంత ఊరట చెందింది. తండ్రిని మరిచిపోవడానికి ప్రయత్నించింది.

రామారావు ఆశాలత మీద ఎంతో ప్రేమను కనబరచసాగాడు. ఆమె లేనిదే లోకమే శూన్యమని అన్నాడు. ఆ మాటల కామె పరవశించిపోయింది. ఆమె తన కొక అవలంబన దొరికిందని సంతసిం చింది. తన ఆశాలత లన్నిటినీ అతని చుట్టూ చుట్టబెట్టింది. అతని తోడిదే లోకమని నమ్ముకొన్నది.

ఒకనాడు రామారావు ఆశాలత ఇంటికి వచ్చాడు. అప్పుడామె ఒంటరిగానే ఉన్నది. పనికత్తె వచ్చి అప్పుడే వెళ్లి పోయింది.

ఎన్నో దినాల నుండి రామారావును ఒక మాట అడుగుదామని ఆమె ఎంతో తహతహ పడుతూ ఉన్నది. ఆ నాడు తప్పనిసరిగా అడగా లనుకొన్నది. కాని, అడగలేకపోయింది.

అతడు తనకు దగ్గరగా జరిగినప్పుడు, తన పెదవుల్ని ముద్దెట్టుకున్నప్పుడు నివారించలేక పోయింది. ఏదో బలహీనత ఆమె నావరించుకొన్నది.

* * *

పరీక్ష లయిపోయినవి.

ఇక రామారావు వెళ్లిపోతాడు.

ఆమె మనస్సు గతుక్కుమన్నది.

పరీక్షలు కాకుండా ఉంటే ఎంత బాగుండేది!

తామ, రామారావు చాలా చనువుగా ఉండడాన్ని చూచి కళాశాలలో ఉన్న వారందరూ అదోవిధంగా చెప్పుకొన్నారు. ఇద్దరూ పెళ్లిచేసుకో మన్నారని గుస గుసలు పోయారు. ఆ మాటలు ఆమె చెవుల్లో పడకపోలేదు. కాని, ఆమె ఆ మాటల కేమీ అనుకోలేదు. వా రేమీ తప్పు చేయడం లేదు. రామారావు, తాను ప్రేమగా ఉన్నారు. అందువల్ల పెళ్లి చేసుకుంటారని వా రనుకొంటున్నారు.

ఇంతకూ రామారావు తన్ను వివాహం చేసుకుంటాడో, లేదో? ఆమె ఆ విష యమ్మై ఇంతవరకు అడగలేదు.

అతను తన్ను ముద్దెట్టుకున్నప్పుడు, ఆలింగనం కావించుకొన్నప్పుడు అడగా లనిపించేది. కాని అడగలేకపోయేది.

కాని, ఒక దినం అతడు తన ఇంటికి వచ్చినప్పుడు —

"మన మిలా చనువుగా తిరగడం అంత మంచిది కాదేమో" అన్న దామె.

అతడు నవ్వాడు.

"అందరూ గుసగుసలు పోతున్నారు."

మరలా నవ్వా డతడు.

"మీరు నవ్వుతారు. కాని, పెళ్లిగాని వారు ఇలా వర్తించకూడ దంటారు."

"పెళ్లిచేసుకుంటేనే ప్రేమించి నట్లా?" అన్నా డతడు.

అత డంత తేలికగా మాట్లాడడం ఆమెకు కష్టాన్ని కలిగించింది.

"ఏమైనా వివాహం ఒక పవిత్ర బంధం" అన్న దామె.

"నేను మాత్రం కాదన్నానా?" అన్నా డతడు.

"మనం వివాహం చేసుకుంటే బాగుం టుంది" అన్న దామె.

అతడు మాట్లాడలేదు.

"మీరు తప్ప నా కెవ్వరూ లేరు" అన్న దామె దీనంగా.

"అలా అనుకోవద్దు, ఆశా" అన్నా డతడు.

"మీరు వివాహం గావించుకోక పోతే నా జీవితమే వృథా అవుతుంది" అన్న దామె.

"నీ వనుకోవడమే గాని, ఎందుకు వృథా అవుతుంది?" అన్నా డతడు.

ఆ మాట ఆమె గుండెలో గుచ్చు కొన్నది.

"మీకు వివాహం గావించుకోవాలని లేదా?" తిన్నగా అడిగింది.

"లేకేమి? కాని, ఇప్పుడు చేసుకోవాలని లేదు" అన్నాడు రామారావు.

ఆ మాట విని ఆమె క్రుంగిపోయింది. ఆమె అధో మహాంధ పాతాళానికి దొరిలి పోయిన ట్లయింది.

"నేను మోసపోయాను."

అనుకోకనే ఆ మాటలు ఆమె నోటి వెంట వచ్చినవి. ఆమె కళ్ళు చెమర్చినవి.

"పిచ్చిపిల్లా! ఆ మాటకే అలా అయి పోయావే? ఇటు చూడు" అంటూ ఆమె గడ్డం పుణికాడు. ఆమె కళ్లలోని నీళ్లు కట్టలు తెంచుకొన్నవి. అత డామెను ఓదార్చసాగాడు. ఆమెకు ధైర్యం చెప్ప సాగాడు. ఆమెను లాలించసాగాడు. ఆమె పెదవుల్ని తిన్నగా ముద్దెట్టుకున్నాడు. అర్ధ నిర్యాణవదన్నాడు. ఇంటికి వెళ్లి

ఉత్తరం రాయటానికి మొదట్లో ఓ ప్రయత్నం చేశాడు. పెన్ను తీసుకుని కుర్చీలో కూర్చున్నాడు. మొదలు కాలేదు. ఓ ముక్క రాయలేదు.

* * *

సంవత్సరాలు గడిచిపోయినవి. ఆ దశాబ్దంలో ఎన్నో మార్పులు వచ్చినవి. ఎన్నో కొత్త సంఘటనలు జరిగినవి.

* * *

"మా లెక్చరరు చాలా మంచివారు. నీకు తెలుసా?" ప్రశ్నించింది మనవరాలు వద్మ.

"అవును, తెలుసు. ఆమె ఎంతో మంచిది. విద్యార్థినులతో ఎంతో మమతగా ఉంటుంది. తెలుసుకుని ఏవేవో ఎన్నో చెబుతుంటుంది" అన్నది పద్మ.

"అది అదృష్టమే. మా కాలంలో గురువులు లేరు. మా లెక్చరర్లు ఏదో ఉద్యోగం చేస్తున్నారుగా అని చెబుతుండేవారు. వారు చెప్పేది మా శ్రద్ధగా వినటం లేదు. కాని, వారెవ్వరూ ఆప్యాయతతో ఏదో మాట చెప్పేవారు" అన్నది మనవరాలు నవ్వుతూ.

"అంత ఆప్యాయంగా ఉన్నారా మా లెక్చరర్లు?" పద్మ అడిగింది.

"ఆ విషయం తెలియదు గాని, ఆమె చాలా అందంగా కూడా ఉంటుందట కదా?"

"అవును. కాని, ఎప్పుడూ ఏదో విచారంగా కనబడుతుంటుంది. నవ్వినా ఆ నవ్వులో ఏదో విషాద రేఖలు తొంగి చూస్తుంటాయి" అన్నది పద్మ.

"ఆమెకు వివాహం కాలేదటగా?"

"లేదు."

"ఎందువల్ల?"

"తెలియదు."

"ఆమె పేరు?"

"అరుంధతి."

"మంచి పేరే."

"ఆమెకు నేనంటే ఎంతో ప్రేమ. తన బిడ్డలు లాగా చూస్తుంటుంది."

"అలాగా? అది అదృష్టమే."

* * *

ఆ కాలంలో పొలిటికల్ సైన్సు డిపార్టుమెంటులో ఉండిన కృష్ణ వాదరికి ట్రాన్స్‌ఫర్ వచ్చింది. రామారావనే లెక్చరరు అతనికి బదులుగా వస్తున్నాడు.

ఆ సెక్షన్లో ఉన్న విద్యార్థులు కృష్ణ వాదరికి వీడ్కోలు సమ్మానం గావించ దానికి నిశ్చయించారు. ఆ సమ్మాన సభకు కొత్తగా వస్తున్న రామారావు గారిని కూడా ఆహ్వానించారు. లెక్చరర్ అరుంధతి గారిని కూడా పిలిచారు.

సమ్మాన సభ జరుగుతూవున్నది. విద్యార్థులు ప్రసంగాలు పూర్తయినవి. విద్యార్థులు, ఆ డిపార్టుమెంటు ప్రొఫెసరు, లెక్చరర్లు, అందరూ వచ్చారు.

ప్రొఫెసరుగారు కొత్తగా వచ్చిన రామారావు గారిని అందరికీ పరిచయం చేయబోతాడు.

"ఈ కాలేజి పెద్ద ఆలోచన" అన్నాడు అతని పక్కన వద్మ.

ఆమెకు అలానే చూసి నిట్టూర్చి తర్వాతి. ఆమె ముఖంలో మార్పు కనబడింది.

అలాగే చూడా ఆ పక్కనున్నాడు. ఆమె రామారావుని చూసిన తరువాత.

అతడే — ఆ రామారావే — అన్న మాదిరిగా. అన్న విధంగాను ప్రశ్నా పక్క మరలా రాలేదు. కాదు ఒక ఉత్తరం కూడా రాయలేదు. కృతజ్ఞత.

* * *

ఒక వారం రోజులు గడిచినవి. గాని, రామారావు, అరుంధతి మాట్లాడుకోలేదు. ఒకే డిపార్టుమెంటులో పనిచేస్తున్నప్పటికీ ముభావంగా ఉండిపోయారు.

ఒక నాటి రాత్రి ఎనిమిది గంటలకు, "అమ్మా! మీకోసం ఎవరో వచ్చారు" అన్నది వంటమనిషి అరుంధతితో.

"లోపలికి రమ్మను" అన్నది అరుంధతి.

ఆమె తన గదిలో కూర్చుని ఏదో వ్రాసుకొంటున్నది.

ఎవరో వస్తున్నారు.

తలెత్తి చూసింది.

లెక్చరర్ రామారావు.

ఆమె ముఖం వివర్ణమయింది.

ఏమీ మాట్లాడకుండా తల దించుకుని వ్రాసుకుంటున్నది

వచ్చిన రామారావు ఎదురుగా కూర్చున్నాడు. ఆమె తన వైపు చూస్తుందేమో నని ఎదురుచూశాడు.

కొన్ని నిమిషాలైనా ఆమె తల ఎత్తలేదు. పలకరించలేదు.

అతని సహనం నశించింది.

"అరూ!" పిలిచాడు.

ఆమె పలకలేదు.

"అరూ!" మరలా పిలిచాడు.

"ఎవరు మీరు?" మొహమాటం లేకుండా అడిగింది అరుంధతి.

"నేను, నీ రామారావుని."

"నా రామారావు ఎప్పుడో మరణించాడు." అంటూనే అన్నది అరుంధతి.

"నీ మనస్సు అర్థమైంది అరూ. నేను నీకు ద్రోహం చేసాను."

"ఆ సంగతి చెప్పుకోవద్దు. నేను మీ స్నేహితుని కూడా కాను." అని గట్టిగా అన్నది.

"నిన్ను మోసం చేసి పోయాను. కాని, నేను తప్పు చేశాను."

"ఏమీ చెప్పనక్కరలేదు."

"అరూ! నేను వచ్చాను. ఆనాటి నుంచి ఉత్తరం వ్రాయని మాట నిజమే. కాని!"

"ఎందుకు, చెప్పుకోకండి. మీరు వెళ్లండి. వెళ్లండి." అని ఆమె లేచి నిలబడింది.

"నా వెంట రాకూడదా ఆనాడు? నేను మీకు ఏం అన్యాయం చేశాను? ఎవరిని నమ్మించ దానికి? అప్పుడు రావాలని మేము ఎదురుచూశాము గాని, మరలా కనిపించడానికి వచ్చారా? వెళ్లండి. మరలా మొహం చూపించవద్దు. వ్రాసుకుంటూ ఉండగా ఎందుకు ప్రశ్నించ వచ్చారు? ఎందుకు గుర్తుచేశారు ఎందుకు వచ్చా రారు?"

"అరూ!"

"ఆ అరూ ఎప్పుడో మరణించింది. మీరు ఆ అరూను గాని. ప్రేమతో ఉన్న ఒక అమ్మాయి. ఈ నాడు మిగిలిన అరుంధతి ఎవరు?"

దుఃఖం పొంగి పొర్లింది. ఆమె ఒక్కసారిగా ఏడ్చేసింది.

"అరూ!" మరలా పిలిచాడు రామారావు.

"మీరు వెళ్లండి, మీరు వెళ్లండి" అంటూ ఆమె అక్కడ కూర్చోలేక లోపలికి వెళ్ళిపోయింది.

* * *

"మా లెక్చరరు ఇక్కడ లేరంటారే — ఏమైనా?" ప్రశ్నించింది మనవరాలు.

"అవును, మనవరాలా! ఆమె ఎప్పుడికి వెళ్ళిందో ఎవరికీ తెలియదు."

"కారణం?"

"ఊహించలేకుండా ఉన్నా రందరూ."

"నిజంగా ఆశ్చర్యంగానే ఉన్నది."

"ఏమి జరుగుతుందో ఎవ్వరూ చెప్పలేరు."

"ఆమె లేకపోయినా, మీరు చాలా కష్టంగా ఉన్నదేమో?"

"కష్టంగానే మరి. లెక్చరర్ రామారావు గారు కూడా చాలా కష్టంగా ఉండేది."

"వారు బాగా చెబుతారా?"

"అమోఘంగా చెబుతారు. ఎప్పుడూ విద్యార్థుల గురించి ఆలోచిస్తుంటారు. మరొకటి ఏమీ లేదు వారికి. కాని, వారు కూడా చాలా విచారంగా కనబడుతుంటారు."

"ఎందుకో మరి?"

"తెలియదు."

"వారు కూడా వెళ్ళిపోయి ఉండ కూడదు?" నవ్వుతూ అన్నది మనవరాలు.

"ఏ క్షణమైనా వెళ్తారేమో. అలా అనకు, మనవరాలా."

"సరే, అనను. వెళతాను."

వెళ్లింది మనవరాలు.



చిత్రం — శ్రీ ఎస్. బసవన్న (మద్రాసు)